షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 4 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 7 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు


VOLUME : 02 ISSUE :4 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 7 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## ఢిల్లీలో కొనసాగుతున్న వాయు కాలుష్యం

- 358గా ఏక్యూఐ నమోదు
- కాలుష్యం నేపథ్యంలో విజిబులిటీ సైతం తగ్గింది
- పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్మేసింది
- గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం.



## ఆ వాహనాలు నడిపేవారికి ప్రత్యేక లైసెన్స్ అక్కర్లేదు



- డ్రైవింగ్ లైసెన్స్ తో 7500 కిలోల లోపు ట్రాన్స్పోర్ట్ వాహనాలు కూడా నడపొచ్చు
- 7,500 కిలోలకు పైగా ఉన్న రవాణా వాహనాలను నడిపేందుకు ప్రత్యేక అనుమతి అవసరం లేదు
- లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ ఉన్నవారు రవాణా వాహనం నడపడమే ప్రమాదాలకు ప్రధాన కారణమనే వాదనను సుప్రీం తోసిపుచ్చింది
- సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కీలకతీర్పు



## మెగా డీఎస్సీ వాయిదా

- టీచర్ పోస్టులకు సిద్ధమవుతున్న వారికి షాక్..
- రెండు రోజుల కిందట ఏపీలో టెట్ ఫలితాలను వెల్లడి
- మెగా డీఎస్సీ వాయిదా పడటానికి ఎస్సీ రిజర్వేషన్లే కారణమని సమాచారం
- డీఎస్సీ నియామకాల్లో ఎస్సీ రిజర్వేషన్ల అంశం కొలిక్కిరాకపోవడం, దీనిపై సీఎం నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం అవుతుందని తెలుస్తోంది.

**అమరావతి**

ఏపీలో మెగా డీఎస్సీ 2024 వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కావాల్సి ఉంది. కానీ అనివార్య కారణాల వల్ల డీఎస్సీ ప్రకటనను వాయిదా వేశారు. రెండు రోజుల కిందట ఏపీలో టెట్ ఫలితాలను వెల్లడించారు. - మిగతా3లో

# ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం

- రూ.1000 కోట్ల పెట్టుబడులు, రూ.3 వేల కోట్ల రాబడే లక్ష్యం
- మీడియాకు వివరాలు తెలిపిన మంత్రి పార్థసారథి
- రూ.3 వేల కోట్ల రాబడే లక్ష్యంగా చర్యలు
- నీరు, చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపులకు గ్రీన్ సిగ్నల్
- జ్యుడీషియల్ అధికారుల ఉద్యోగ విరమణ 61 ఏళ్లకు పెంపు
- సీఆర్డీఏ పరిధి 8,352 చ.కి.మీ.
- డ్రోన్ రంగంలో 40 వేల ఉద్యోగాల కల్పన
- ఏపీ మంత్రివర్గ సమావేశంలో ఆమోదం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్డీఏ) పరిధిని 8,352 చదరపు కిలోమీటర్లకు పెంచుతూ మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమాచార శాఖ మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. ఆ వివరాలిలా ఉన్నాయి... ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. రూ.1000 కోట్ల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా డ్రోన్ పాలసీకి రూపకల్పన చేసినట్టు తెలిపారు. డ్రోన్ రంగంలో రూ.3 వేల కోట్ల రాబడి సాధ్యమవుతుందని, 40 వేల ఉద్యోగాల కల్పన జరుగుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ డ్రోన్ గమ్యస్థానంగా ఏపీ... డ్రోన్ హబ్ గా ఓర్వకల్లును తీర్చిదిద్దుతామని మంత్రి పార్థసారథి వివరించారు. 300 ఎకరాల్లో - మిగతా3లో



## వైసీపీ హయాంలో విచ్చలవిడిగా భూ కబ్జాలు

- పేదల భూములను ఆక్రమించి ఇష్టానుసారంగా వ్యవహరించారు
- వైసీపీ ఐదేండ్ల పాలనలో భూ కబ్జాలు బాగా పెరిగిపోయాయి
- రాష్ట్రంలోని అన్ని రకాల భూములకు కొత్తగా తెచ్చే చట్టం వర్తిస్తుంది
- వైసీపీ నేతలపై మంత్రి అనగాని సంచలన వ్యాఖ్యలు..
- వారి భూ దాహానికి ఎంతో మంది ప్రజలు నష్టపోయారు
- "ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ గొప్ప మైలురాయిగా నిలుస్తుంది

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఇవాళ (బుధవారం) జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్-1982 స్థానంలో ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్-2024కు ఆమోద ముద్ర వేసిన సంగతి విధితమే. ఈ సందర్భంగా వైసీపీ హయాంలో భూ కబ్జాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ - మిగతా3లో

## మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ

- 2020లో వెలగపూడిలో రెండు సామాజికవర్గాల మధ్య ఘర్షణ
- ఈ ఘటనలో మరియమ్మ అనే మహిళ మృతి
- సురేశ్ ను 78వ నిందితుడిగా చేర్చిన పోలీసులు
- బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన నందిగం సురేశ్
- బెయిల్ పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు



## స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు, కమిటీల ఏర్పాటు

- ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ సర్కార్
- సీఎం చైర్మన్‌గా స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఏర్పాటు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్ గా స్టేట్ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ
- ఉత్తర్వులు జారీ చేసిన పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్



## మధ్యతరగతి విద్యార్థులకు శుభవార్త..

- పీఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్రం ఆమోదం
- ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసేందుకు 'పీఎం విద్యాలక్ష్మి'
- దేశవ్యాప్తంగా 860 ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకూ రుణం పొందవచ్చు
- రుణంలో 75 శాతం బ్యాంకులకు కేంద్రం గ్యారెంటీ



## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన అత్యంత వృద్ధుడు

- 78 ఏళ్ల వయస్సులో గెలుపొందిన ట్రంప్
- ఒకే టర్మ్‌లో రెండుసార్లు అభిశంసన ఎదుర్కొన్న మొదటి వ్యక్తి ట్రంప్
- కమలాహారిస్‌పై విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్
- రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టబోతున్న ట్రంప్..

## తిరుమలలో అన్యమత ప్రచారంపై కఠిన చర్యలు

- తిరుమల పవిత్రతను కాపాడుకోవడమే మా ప్రాధాన్యత
- టీటీడీ నూతన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు బి.ఆర్.నాయుడు
- భక్తుల సేవకు సమిష్టి కృషి చేయాలి
- అవాంతరాలు లేకుండా బ్రహ్మోత్సవాలు నిర్వహించిన అధికారులకు అభినందనలు



**తిరుమల**

కలియుగ ప్రత్యక్షదైవం కొలువుదీరిన తిరుమలలో అన్యమత ప్రచారంపై కఠిన చర్యలు తీసుకుంటామని టీటీడీ నూతన చైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం తొలిసారిగా టీటీడీ అధికారులతో సమీక్షను నిర్వహించారు. శ్రీవారి నిధుల వినియోగంపై విజిలెన్స్ విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. శ్రీవారి పవిత్రతను కాపాడేందుకు కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో పాలక మండలి నూతన సభ్యులు పాల్గొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హిందూ - మిగతా3లో



## నీతి తప్పి ఉంటే ఎంతో సంపాదించవచ్చు

- సీఎం సిద్దరామయ్య ఆసక్తికర కామెంట్స్..
- 40 ఏళ్లకిందటే మంత్రిగా పనిచేశా
- 14 ఇంటి స్థలాల కోసం తప్పు చేస్తానా: సీఎం సిద్దరామయ్య



## 370 అధికరణ పునరుద్ధరణపై అసెంబ్లీలో తీర్మానం ఆమోదం

- విపక్ష బీజేపీ సభ్యుల తీవ్ర వ్యతిరేకత, సభలో గందరగోళం మధ్య ఎలాంటి చర్చా లేకుండా మూజువాణి ఓటుతో తీర్మానం ఆమోదం
- ప్రతి ఒక్కరికి హక్కులు ఉంటాయి
- జమ్మూకశ్మీర్‌కూ స్పెషల్ స్టేటస్ కావాలి
- ఉప ముఖ్యమంత్రి చౌదరి

# ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

డ్రోన్ తయారీ, టెస్టింగ్, ఆర్ అండ్ డి ఫెసిలిటీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని... రాష్ట్రంలో 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

ఏపీలో 20 రిమోట్ పైలెట్ ట్రైనింగ్ కేంద్రాలు నెలకొల్పుతామని, 25 వేల మందికి డ్రోన్ పైలెట్లుగా శిక్షణ ఇస్తామని చెప్పారు. డ్రోన్ రంగంలో పరిశోధన చేసే విద్యాసంస్థలకు రూ.20 లక్షల ప్రోత్సాహకం అందిస్తామని మంత్రి వివరించారు.

ఇక, 2014–18 మధ్య నీరు–చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ఆమోదం లభించిందని వెల్లడించారు. ఈ కేబినెట్ సమావేశంలోనే ఏపీ డేటా సెంటర్ పాలసీ 4.0ని కూడా ఆమోదించారని తెలిపారు.

డేటా సెంటర్లు అనేది అతి పెద్ద మార్కెట్ గా ఉందని... ముంబయి, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో డేటా సెంటర్లు నెలకొల్పుతున్నారని... హైదరాబాద్ కంటే భూముల విలువ చౌకగా ఉన్నప్పటికీ పెట్టుబడిదారులు మన రాష్ట్రానికి రావడంలేదని మంత్రి పేర్కొన్నారు. ఈ మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని ఏపీ డేటా సెంటర్ పాలసీ 4.0కి ఆమోదం తెలిపినట్టు స్పష్టం చేశారు.

కూటమి నేతలు, రాష్ట్ర ప్రభుత్వంపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చర్చ లేవనెత్తారు. కొంతమంది వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా మళ్లీ మళ్లీ పోస్టులు పెడుతూ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి పవన్ తీసుకెళ్లారు. ఇంట్లో ఉన్న ఆడవాళ్లనూ వదిలిపెట్టకుండా అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని డిప్యూటీ సీఎం ధ్వజమెత్తారు.సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. కొంతమంది పోలీసులు వైసీపీ నేతల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు. గత వైసీపీ ప్రభుత్వంలో



జగన్‌కు వత్తాసు పలికిన కొంత మంది అధికారులు ఇప్పటికీ కీలక పోస్టుల్లో ఉన్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. పరిస్థితి ఇలానే ఉంటే నిందితులను శిక్షించేదేలా అని ఆయన ప్రశ్నించారు. సమస్యలు వచ్చినప్పుడు కొంత మంది ఎస్పీలకు ఫోన్ చేస్తే రియాక్ట్ కావడం లేదని ఉప ముఖ్యమంత్రి మండిపడ్డారు. కిందిస్థాయిలో ఉన్న డీఎస్పీలు, సీఐలపై నెపం నెట్టి తప్పించుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇంట్లో ఉన్న ఆడవాళ్లపైనా పోస్టులు పెడితే చూస్తూ ఎలా ఊరుకుంటామని అన్నారు. అందుకే తాను రియాక్ట్ అయ్యానని సీఎంకు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. గత ప్రభుత్వం వల్లే ఏపీ పోలీసులు ఇలా తయారయ్యారని చంద్రబాబు అన్నారు. వారందరినీ కరెక్ట్ చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రికి చెప్పారు. కొంతమంది డబ్బులు తీసుకుంటున్నారనీ ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. నెల రోజుల్లో మొత్తం పోలీస్ వ్యవస్థను దారిలోకి తెస్తానని పవన్‌కు చంద్రబాబు చెప్పారు. లా అండ్ ఆర్డర్ అంటే ఎలా ఉంటుందో వైసీపీ నేతలకు చూపిద్దామని సీఎం అన్నారు. ఇకపై సోషల్ మీడియా పోస్టులు పెట్టిన వారిని ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.సీఎం చంద్రబాబు మాటలకు రియాక్టయిన పవన్ కల్యాణ్.. పోలీస్ డిపార్ట్మెంట్‌లో కొంతమంది అవినీతిపరులూ ఉన్నారని చెప్పారు. కొన్ని కేసులు గురించి సరైన ఫీడ్ బ్యాక్ కూడా ఇవ్వడం లేదని సీఎం దృష్టికి ఆయన తీసుకెళ్లారు. ఎస్పీలు సీరియస్‌గా పని చేయడం లేదని మండిపడ్డారు. అందరినీ దారిలోకి తీసుకువస్తే బాగుంటుందని ముఖ్యమంత్రికి సూచించారు. తప్పనిసరిగా మనం ఎప్పటికప్పుడు చర్చించి నెల రోజుల్లో అందరినీ దారిలోకి తీసుకువద్దామని పవన్ కల్యాణ్‌కు సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రులతో పాటు, రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి పాల్గొన్నారు.

# తిరుమలలో అన్యమత ప్రచారంపై కఠిన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడుకోవడమే ప్రస్తుత టీటీడీ ధర్మకర్తల మండలి ప్రాధాన్యత అని టీటీడీ నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ బి.ఆర్. నాయుడు తెలియజేశారు. ప్రమాణస్వీకారం అనంతరం బుధవారం సాయంత్రం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఆయన తొలిసారిగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీవారి భక్తులకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. తాను చిన్నప్పటి నుండే ప్రతి సంవత్సరం శ్రీవేంకటేశ్వర స్వామిని కాలినడకన వచ్చి దర్శించుకునేవాడినని, ప్రస్తుతం తిరుమలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సేవ చేసుకునే అరుదైన అవకాశాన్ని శ్రీవారు ప్రసాదించడం పూర్వజన్మ సుకృతమన్నారు. భక్తులకు సేవ చేసేందుకు మీడియాతో సహా ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని కోరారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గత నెలలో బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అధికారులు సమిష్టి కృషిని కొనసాగించాలని ఆకాంక్షించారు.

అంతకుముందు టీటీడీ సీనియర్ అధికారులందరితో చైర్మన్ పరిచయ సమావేశం నిర్వహించారు. టీటీడీ ఈవో జె.శ్యామలరావు టీటీడీ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ సమర్పించారు. తిరుమల ఆలయం, స్థానిక దేవాలయాలు, అన్నప్రసాదం, విజిలెన్స్, ఆరోగ్యం, రవాణా, ఐటి, గోశాల, ఉద్యానవనం, అటవీ శాఖ,



విద్యాసంస్థలు ప్రాముఖ్యతను వివరించారు.

ఆసుపత్రులు, మెడికల్, పిఆర్ వింగ్, రిసెప్షన్, కళ్యాణకట్ట, హిందూ ధార్మిక ప్రాజెక్టులు, యాత్రికుల దర్శనం, వసతి, ఇతర సౌకర్యాలను చూసుకోవడంతో పాటు తమ నిబద్ధతతో సంస్థ ఖ్యాతిని అన్ని స్థాయిలలో ముందుకు తీసుకెళ్లడంలో ఉద్యోగులు అంకితభావంతో ఉన్నారని ఈవో తెలిపారు.

**సభ్యుల ప్రమాణం..**

అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులుగా దేవాదాయశాఖ సెక్రటరీ సత్య నారాయణ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జంగా కృష్ణమూర్తి, మల్లెల రాజశేఖర్ గౌడ్, జాస్తి పూర్ణ సాంబశివరావు, ఎం.ఎస్.రాజు, నర్సిరెడ్డి, బూంగునూరు మహేందర్ రెడ్డి, అనుగోలు రంగ శ్రీ, ఆనంద్ సాయి, జానకి దేవి తమ్మిశెట్టి, ఆర్.ఎన్.దర్శన్, ఎం.శాంతారామ్, ఎస్.నరేష్ కుమార్, డాక్టర్ ఆదిత్ దేశాయ్, ప్రమాణ స్వీకారం చేశారు.

# తెలుగు రాజకీయాల్లోకి నటి కస్తూరి

**తిరుపతి :** తమిళనాడులో అధికార డీఎంకే నేతల టార్చర్ భరించలేకపోతున్నానని, తనకు హైదరాబాద్ అభయం ఇచ్చిందన్నారు. ఇప్పటివరకూ తమిళ రాజకీయాలపై మాట్లాడాను, కానీ ఇప్పుడు చెబుతున్నా.. తెలుగు రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తానని ప్రకటించారు. తనను ఎంతగానో ఆదరించిన తెలుగు వారికి తనను దూరం చేయాలన్న ప్రయత్నం జరుగుతుందన్నారు. తెలుగు ప్రజలకు తాను రుణపడి ఉంటున్నానని, ఇక్కడి రాజకీయాల్లోకి వచ్చి వారి కోసం పాటుపడతా అన్నారు. తమిళంలో తాను చేసిన వ్యాఖ్యలపై వివరణ అడగకుండా తిట్టారని, తెలుగు ప్రజలు మాత్రం మీరు ఇలా అన్నారా, కామెంట్లు చేశారా వివరణ కోరారని.. దటీజ్ తెలుగు ప్రజలు అన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తాను అభిమానినని, ఆయన దారిలో నడుస్తానని నటి కస్తూర్తి సంచలన ప్రకటన చేశారు. నేను ఈరోజు ట్రెండింగ్ లో ఉన్నాను, కానీ మంచి విషయంలో కాదంటూ నటి కస్తూరి ఆవేదన వ్యక్తం చేశారు. తమిళంలో తాను చేసిన వ్యాఖ్యల్ని తెలుగులో తప్పుగా అనువాదం చేశారని తన ఇంటివద్ద తెలుగు మీడియాతో అన్నారు. సర్వ సామాజిక సమావేశంలో డీఎంకే చేసే అన్యాయాలు, నేరాలను విమర్శించడం, ఎత్తి చూపడంతో వారు తనపై దుష్ప్రచారం చేశారని కస్తూరి పేర్కొన్నారు. డీఎంకే సిద్ధాంతం తెలుగువాళు తెలుసుకోవాలి. దేవుడు లేడని డీఎంకే నేతలు అంటారు. ముఖ్యంగా హిందూ దేవతలు, దేవుళ్ల లేరు. సనాతన ధర్మాన్ని విశ్వసించేవాళ్ల తెలివి తక్కువ వాళ్లు అని డీఎంకే వాళ్లు భావిస్తారు. బ్రాహ్మణులు అనేవారు స్థానికులు కాదు, పరదేశీయులు అని వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలనేది కూడా డీఎంకే సిద్ధాంతం. ఈ విషయాలను ఎత్తిచూపానన్న కారణంగా నాపై ఎన్నో



వదంతులు ప్రచారం చేశారు. తాగుబోతు అన్నారు. ఎవరెవరితోనే అక్రమ సంబంధాలు ఉన్నాయని ప్రచారం చేసినా వాటిని అంతగా పట్టించుకోలేదు.తెలుగు ప్రజలను కస్తూరి కించపరిచిందంటూ తనపై డీఎంకే నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను మాట్లాడిన ఆ వేదిక మీద తెలుగువాళ్లు కూడా ఉన్నారు. నా మెట్టినిల్లు తెలుగు ప్రాంతం. నా పిల్లల రక్తంలో తెలుగుదనం ఉంది. ఎవరు వచ్చినా తెలుగువాళ్లు ప్రేమ చూపిస్తారు. వేరే వాళ్లను అయినా ప్రోత్సహించేతత్వం వారిది. ఒక నేత ఫ్యామిలీని ఉద్దేశించి మాట్లాడా. ఓపెన్ గా దీని గురించి నిజాలు చెప్పినా ఇది మరో రగడ, కేసు అవుతుంది. రాజకీయాల్లో నేను లేకుండా చేయాలన్నది డీఎంకే నేతల ఉద్దేశం. అందుకు నన్ను టార్గెట్ చేసుకుని, నా వ్యాఖ్యల్ని దుష్ప్రచారం చేస్తున్నారు. తిరుమల లడ్డూ కల్తీ వివాదం సమయంలో తెలుగు వారు ఎంతో బాధపడ్డారు. ఈ విషయంపై డీఎంకే వాళ్లు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీరు రోజూ బీఫ్ కొవ్వు తిన్నారు కదా, బాగుందా, రోజూ అలాగే తినండంటూ డీఎంకే నేతలు తెలుగు వారిని అపహాస్యం చేశారు. కేవలం తెలుగు ప్రాంతం నుంచి తమిళనాడుకు వలస వచ్చిన వారిని ఉద్దేశించి మాట్లాడా. ఎక్కడినుంచి వచ్చినా వారి సొంతమని చెప్పలేకపోతున్నారు. తమిళనాడులో 5 మంది తమిళ మంత్రులు ఉన్నారు. రాష్ట్ర ప్రజలకు ఈ విషయం తెలిసి సమస్య అవుతుందని, డీఎంకే నేతలు నా వ్యాఖ్యల్ని వక్రీకరించారు. తెలుగు వారిపై దుష్ప్రచారం చేసిన బాధ పెట్టిన డీఎంకే నేతలు క్షమాపణ చెప్పాలి. తెలుగు వారి మనోభావాలను దెబ్బతీసిన వ్యక్తులు సారీ చెప్పకపోతే వారి తరఫున నేను క్షమాపణ చెబుతాను' అన్నారు.తాను తమిళంలో చేసిన కామెంట్లను డీఎంకే నేతలు తెలుగు, ఇంగ్లీష్ లో తప్పుగా అనువాదం చేసి ఏపీ, తెలంగాణలోని తెలుగు వారికి వీడియోలు షేర్ చేస్తున్నారని నటి కస్తూరి తెలిపారు. మొన్నటివరకూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై దారుణమైన కామెంట్స్ చేసిన డీఎంకే నేతలు, నేడు ప్రేమ కురిపిస్తూ ఆయనకు ఎందుకు ట్యాగ్ చేస్తున్నారని ఆలోచించాలన్నారు. డీఎంకే నేతలు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మకుండా తెలుగు ప్రజలు తిప్పికొట్టాలని, మీ అమ్మాయిని నమ్మాలన్నారు. తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే నేతలు నుంచి తాను నటిగా, మహిళగా, నాయకురాలిగా ప్రతిరోజూ వేధింపులు ఎదుర్కొంటున్నానని సంచలన విషయాలు తెలిపారు

## మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ



వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ కు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మరియమ్మ అనే మహిళ హత్య కేసులో బెయిల్ కోరుతూ పిటిషన్ వేసిన ఆయనకు నిరాశ ఎదురయింది. ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. కేసు వివరాల్లోకి వెళితే... 2020లో తుళ్లూరు మండలం వెలగపూడిలో రెండు సామాజికవర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయి. ఈ ఘటనలో వెలగపూడికి చెందిన మరియమ్మ మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. ఈ కేసులో నందిగం సురేశ్ ను పోలీసులు 78వ నిందితుడిగా చేర్చారు. తనకు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తొలుత గుంటూరు కోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన అభ్యర్థనను గుంటూరు కోర్టు తిరస్కరించింది. దీంతో, ఆయన హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ ను విచారించిన హైకోర్టు ఈరోజు బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది.

## స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు, కమిటీల ఏర్పాటు

ఏపీ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీలో పెట్టబడులు, మౌలిక సదుపాయాల కల్పనలో వేగంగా అడుగులు వేసేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలో స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు మంగళవారం పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ వేరువేరుగా ఉత్తర్వులు జారీ చేశారు. బోర్డులో ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్, రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యులుగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. ఇక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా ఏర్పాటైన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీలో పరిశ్రమల శాఖ కమిషనర్ మెంబర్ కన్వీనర్‌గా, ఫైనాన్స్, రెవెన్యూ, ఇరిగేషన్, పరిశ్రమలు, ఇతర బాధ్యత గల శాఖల స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రెటరీలను సభ్యులుగా నియమించారు.

## వైసీపీ హయాంలో విచ్చలవిడిగా భూ కబ్జాలు

-మొదటిపేజీ తరువాయి




సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలు ఏపీలో చేసిన విచ్చలవిడి భూ దందాలను సీఎం దృష్టికి మంత్రులు తీసుకెళ్లారు.

వైసీపీ ప్రభుత్వంలో భూ కబ్జాలు పెరిగిపోయాయని, పేదల భూములను ఆక్రమించి ఇష్టానుసారంగా వ్యవహరించాలని పలువురు మంత్రులు మండిపడ్డారు. వారి భూ దాహానికి ఎంతో మంది ప్రజలు నష్టపోయారని సీఎంకు చెప్పారు. దీనిపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రి మండలి ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్ట్–2024కు ఆమోదం తెలిపింది. అయితే క్యాబినెట్ సమావేశం అనంతరం ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ గొప్ప మైలురాయిగా నిలుస్తుంది. భూములు కబ్జా చేసే వారి గుండెల్లో ఈ చట్టం రైళ్లు పరిగెత్తిస్తుంది. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో వైసీపీ గూండాలు రెచ్చిపోయారు. విచ్చలవిడిగా భూ కబ్జాలకు పాల్పడ్డారు. వారి వల్ల నష్టపోయామంటూ భూకబ్జాలపై ఎన్డీయే ప్రభుత్వానికి ప్రతి రోజూ వేల కొద్దీ ఫిర్యాదులు వస్తున్నాయి. ఖాళీ స్థలాలు కనిపిస్తే చాలు గద్దల్లా వాలిపోయేవారని బాధితులు చెబుతున్నారు. ఇకపై ఈ పరిస్థితి మారబోతుంది. రాష్ట్రంలోని అన్ని రకాల భూములకు కొత్తగా తెచ్చే చట్టం వర్తిస్తుంది. ఎవరైనా కబ్జాలకు పాల్పడితే వారికి 10 నుంచి 14 ఏళ్లపాటు జైలు శిక్షతోపాటు భారీ స్థాయిలో జరిమానా విధించేలా చట్టం రూపొందించాం. కబ్జాదారునికి అక్రమాస్తులు ఉంటే వాటినీ కబ్జాలుగా పరిగణించి జప్తు చేస్తాం. ఈ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తాం. బాధితులు కోర్టుకైనా వెళ్లవచ్చు లేదా కలెక్టర్ నాయకత్వంలోని కమిటీకైనా ఫిర్యాదు చేయవచ్చు.

## మెగా డీఎస్సీ వాయిదా



-మొదటిపేజీ తరువాయి

దీంతో వెంటనే మెగా డీఎస్సీని విడుదల చేస్తారని అంతా ఆశించారు. కానీ ఇప్పుడు డీఎస్సీని తాత్కాలికంగా వాయిదా వేశారు. రెండు రోజుల్లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని పాఠశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

మెగా డీఎస్సీ వాయిదా పడటానికి ఎస్సీ రిజర్వేషన్లే కారణమని తెలుస్తోంది. ఎస్సీ వర్గీకరణ అమలు చేసే వరకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయకూడదని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తున్నది. ఎస్సీ రిజర్వేషన్లతో ఎస్సీలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆక్షేపిస్తున్నది. ఈ క్రమంలోనే మంగళవారం నాడు ఏపీ సీఎం చంద్రబాబుతో మందకృష్ణ మాదిగ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ల అమలుకు సంబంధించి పలు అంశాలను చర్చించారు. అయితే డీఎస్సీ నియామకాల్లో ఎస్సీ రిజర్వేషన్ల అంశం కొలిక్కిరాకపోవడం, దీనిపై సీఎం నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం అవుతుందని తెలుస్తోంది.

మొత్తం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటన విడుదల కానుంది. ఇందులో ఎస్జీటీ 6371 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్లు 7725 పోస్టులు, టీజీటీ 1781 పోస్టులు, పీజీటీ 286 పోస్టులు,, ప్రిన్సిపల్ 52 పోస్టులు, పీఈటీ 132 పోస్టులు ఉండనున్నాయి. ఎస్జీటీ పోస్టులు అత్యధికంగా కర్నూలు జిల్లాలో ఉన్నాయి. కాగా, డీఎస్సీని ఆన్‌లైన్‌లో నిర్వహిస్తుండటంతో అనేక విడతల్లో పరీక్ష నిర్వహించాల్సి వస్తుంది. ముఖ్యంగా ఎస్జీటీ పోస్టులకు సంబంధించిన పరీక్ష నిర్వహణకు వారం రోజుల సమయం పడుతోంది. దీంతో పరీక్షల ఫలితాలను నార్మలైజేషన్ చేసి విడుదల చేస్తున్నారు. ఈ సమస్య లేకుండా ఉండేందుకు రెండు, మూడు జిల్లాలకు ఒకేసారి పరీక్ష నిర్వహిస్తే ఎలా ఉంటుందని విద్యా శాఖ యోచిస్తోంది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# విద్యార్థుల జీవితాల్లో అంధకారం



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, నవంబర్ 6)

ఏమైనా చదువుకోమనండి అందుకయ్యే ఫీజులను పూర్తిగా ప్రభుత్వమే చెల్లిస్తుంది. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అన్న మాటలు.. మీ పిల్లల భవిష్యత్తుకు అండగా ఉంటా. చదువుకు అయ్యే ఖర్చు నేనే భరిస్తా.. ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న మాటలు.. మీరు పరీక్షలు రాయాలంటే ముందు ఫీజు కట్టండి. చివరి సంవత్సరం పాసైన వాళ్లకు సర్టిఫికెట్లు ఇవ్వాలంటే ఫీజులు మొత్తం చెల్లించాల్సిందే. మెస్, హాస్టల్ చార్జీలు కడితేనే గదులు కేటా యిస్తాం. ప్రభుత్వం ఇచ్చే వరకు చూద్దామంటే కుదరదు అని కళాశాలల యాజమాన్యాలు గత వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థు లను ఇబ్బంది పెట్టాయి. 2023-24 సంవత్సరానికి గాను నాలుగు దఫాలుగా విద్యార్థులకు పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాల్సి ఉండగా ఒక దఫా మాత్రమే ఫీజు చెల్లించి గత ప్రభుత్వం చేతులెత్తేసింది. అంతలోనే సార్వత్రిక ఎన్నికలు రావడం, వైసీపీ ఓడిపోవడం, టిడిపి అధికారంలోకి రావడం జరిగి పోయింది. అయితే అధికారంలోకి వచ్చి నూతన కూటమి ప్రభుత్వం కూడా విద్యార్థుల పెండింగ్ ఫీజులు చెల్లించకుండా కాలయాపన చేస్తోంది. ఫలితంగా విద్యార్థుల జీవితాల్లో అంధకారం ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా పెండింగ్ ఫీజులు ఇలా.. జిల్లా వ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, ఇతర కోర్సులు చదువు తున్న 47,423 మంది విద్యార్థులకు 2023-24 విద్యా సం వత్సరానికి సంబంధించి నాలుగు దఫాలకు గాను ఒక దఫా మాత్రమే పెండింగ్ ఫీజును విడుదల చేశారు. మిగతా మూడు దఫాల నిధులు విడుదల కాలేదు. జిల్లాకు రూ.109 కోట్ల 32 లక్షల 89 వేల 253లు పెండింగ్లో ఉన్నాయి. అలాగే 2024-25 విద్యా సంవత్సరానికి గాను మూడు దఫాల గడువు ముగిసినప్పటికీ నేటికీ చెల్లిగవ్వ కూడా విడు దల కాలేదు. గతేడాది పెండింగ్ బిల్లులు ఈ ఏడాది బిల్లుల తో కలుపుకుంటే జిల్లాలోని విద్యార్థులకు రూ.218 కోట్లు నిధులు విడుదల కావాల్సి ఉంది. ఇది కూడా ప్రభుత్వం ప్రకటించిన అర్హులకు సంబంధించినది.

**కాలేజీ యాజమాన్యాల బెదిరింపులు :** కొత్త ప్రభుత్వం వచ్చింది. ఇక మీకు ఫీజు రీయింబర్స్మెంట్ వస్తుందని ఆశ పడొద్దు. అప్పో సప్పో చేసి తీర్చండి. లేదంటే మీ చదువులకు కచ్చితంగా ఆటంకాలు తప్పవు. ఆ తర్వాత మాది బాధ్యత కాదు. ఇదీ రాష్ట్రంలో డిగ్రీ, ఇంజ నీరింగ్, డిప్లొమా కాలేజీ యాజమాన్యాల బెదిరింపు ధోరణి, గత నాలుగేళ్లు మా పిల్లల చదువులు సాఫీగా సాగిపోయాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి షెడ్యూల్ ప్రకారం జగనన్న విద్యా దీవెన కింద ఫీజులతో పాటు ఏడాదికి హాస్టల్, మెస్ ఖర్చులు వసతి దీవెనతో మా ఖాతాల్లో పడేవి. వెంటనే మేం. కళాశాలలకు చెల్లించేవాళ్లం, మా పిల్లలకు సరిగా చదువు చెప్పకున్నా, హాస్టల్ బాగోలేకున్నా గట్టిగా ప్రశ్నించే వాళ్లం. ఇప్పుడు పరిస్థితులు చూస్తుం టే మళ్లీ అప్పులు చేసి పిల్లలను చదివించుకోవాల్సిన దుస్థితి తప్పదని భయమేస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అమలులో ఏదీ :** గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో నాలుగేళ్ల పాటు నిశ్చింతగా ఉన్న ఉన్నత విద్యా రంగంలో ఒక్కసారిగా కుదుపు మొద లైంది. ఇన్నాళ్లూ ప్రభుత్వం ఇచ్చిన భరోసాతో చదువుల్లో రాణిస్తున్న పేదింటి బిడ్డల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించే పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి ఖర్చుల బకాయిలు ఇంత వరకు విడుదల కాక పోవడంతో పిల్లల చదువుల పరిస్థితి గాలిలో దీపంలా మారిం ది. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు దఫాలు ఫీజులు చెల్లించే సమయం ముగిసినా కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు గురించి పట్టించుకోకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల్లో ఫీజుల కలవరం ప్రతి పేదింటి విద్యార్థికి ఉన్నత స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో మాజీ సీఎం వైఎస్ జగన్ పూర్తి ఫీజు రీయిం బర్స్మెంట్ పథకాన్ని అమలు చేశారు. పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రుల ఖాతాల్లోనే నేరుగా ఫీజుల మొత్తాన్ని జమ చేసే విధానాన్ని తెచ్చారు. అయితే 2023-24 సంవత్సరంలో నాలుగు దఫాలు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ ఒక్క దఫా మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారు. ఎన్నికల కోడ్ రావడంతో చెల్లింపుల ప్రక్రియ నిలిచిపోయింది. పోలింగ్ తర్వాత అనుమతి లభించగా కొంత మంది ఖాతాల్లో నగదు జమైంది. ఇంతలో కూటమి అధికారంలోకి రావడంతో హఠాత్తుగా చెల్లింపులు నిలిపివేశారు. మూడు దఫాల ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించే సమయం ముగిస్తున్నప్పటికీ కొత్త ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం విద్యార్థులను కలవరపెడుతోంది. ఫీజు రియంబర్స్మెంట్ పథకా నికి కొత్త ప్రభుత్వం మంగళం పాడే ప్రమాదం ఉంది.

# గ్రామీణ ప్రాంతంలో విద్యుత్ సమస్య లేకుండా చేయడమే లక్ష్యం

## ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 6)

గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా చేయడమే తమ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కంభాలపాడు ఎస్సీ కాలనీలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నూతన విద్యుత్ లైన్ స్థంభాల ఏర్పాటుకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజల, పేద రైతుల కోసం ఆర్డీఎస్ఎస్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గంలోని 4 మండలాల్లో వోల్టేజ్ సమస్య లేకుండా, త్రీ ఫేస్ కరెంట్ ఇస్తూ కరెంటు సమస్యలు లేకుండా చేయడమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు. 40 సంవత్సరాల అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు (తరువాయి 4లో...)





# జాయింట్ కలెక్టర్ కోర్టుకి న్యాయవాదులు హాజరు కాకుడదని తీర్మానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)

ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ కోర్టుకి న్యాయవాదులు విధులకు హాజరుకాకుడదని తీర్మానించినట్లు ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి మోహన్దాస్, ప్రధాన కార్యదర్శి ఏల్చూరి సురేంద్ర బాబు పేర్కొన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈ మేరకు బార్ అసోసియేషన్లో తీర్మానం చేసినట్లు చెప్పారు. అంతే కాకుండా ఈ నెల 8వ తేదిన జిల్లా న్యాయ వ్యవస్థ కోర్టుల వలె సదరు కోర్టు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే అదే రోజు అన్ని కోర్టుల విధులకు హాజరుకాకుడదని తీర్మానించారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ కోర్టు విచారణ సమయంలో మెండి ప్రవర్తన ప్రవర్తించడంతో పాటు న్యాయవాదుల పట్ల అనుచితంగా మాట్లాడి వారిని అవమానించినట్లు వివరించారు. అంతే కాకుండా సుప్రీంకోర్టు వారి తీర్పుల పై అనుచిత వ్యాఖ్యాలు చేయడం, సమయపాలన పాటించకపోవడం, కేసు వ్యవహారాలు పక్కదారి పట్టించడం జరిగిందన్నారు. అంతే కాకుండా డి వినోద్ కుమార్, ఆలపాటి వివేకానంద అను న్యాయవాదులను కోర్టులో అవమానించినట్లు చెప్పారు. వారు ఒంగోలు బార్ అసోసియేషన్కి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒంగోలు బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాకు సదరు జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ వద్ద ఉన్న పెండింగ్ కేసులను ఉపసంహరించుకోవాలని, కేసులు పరిష్కారాలను కోర్టు కార్యకలాపాలను నిర్వహించాలని కోరనున్నట్లు తెలిపారు. అదే విధంగా జాయింట్ కలెక్టర్ కోర్టు కూడా సివిల్ కోర్టు వలె కాల్ వర్క్ నిర్వహించాలన్నారు. న్యాయవాదులకు విశ్రాంతి గదులు, తాగునీరు సదుపాయం కల్పించాలని చెప్పారు. గవర్నమెంట్ ప్లీడరును నియమించాలన్నారు. ఈ ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాకు అందజేయనున్నట్లు చెప్పారు. ప్రతిపాదనలు నెరవేరే వరకు జాయింట్ కలెక్టర్ కోర్టుకి న్యాయవాదులు విధులకు హాజరు కాకూడదని తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, ఒంగోలు అడ్వకేట్స్ పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కృషి చేయాలి

## స్వయం సహాయక సంఘాలకు సూచించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)

మహిళా సాధికారతకు స్వయం సహాయక సంఘాలు ఇతోధికంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో జరిగిన స్వయం సహాయక సంఘాల ప్రొఫైలింగ్ యాప్ నిర్వహణపై నిర్వహించిన జిల్లా స్థాయి వర్క్ షాప్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మహిళా సాధికారతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదగడంతో పాటు మహిళా సాధికారతకు కృషి చేయాలన్నారు. ప్రతి బాలిక ఖచ్చితంగా చదువికొనేలా స్వయం సహాయక సంఘాల సభ్యులు కృషి చేయడంతో పాటు సామాజిక మార్పుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా 0 నుంచి 18 ఏళ్ల వయసు కలిగిన పిల్లలు ముఖ్యంగా బాలికల పై దృష్టి సారిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుచున్నవని, బాల్య వివాహాలను అరికట్టుటకు క్యాంపెయిన్ చేయబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి స్వయం సహాయక సంఘలా సభ్యులు భాగస్వాములు కావాల్సిన అవసరం వుందన్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక కొత్త యాప్ను తీసుకొని రావడం జరుగుచున్నదని, ఈ యాప్లో స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక పరమైన, సామాజిక పరమైన సమగ్ర డేటాను నమోదు చేయడం జరుగుతుందని, ఈ యాప్ నిర్వహణపై ఈ రోజు ఇస్తున్న శిక్షణా కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి స్వయం సహాయక సంఘం సభ్యులు క్షుణ్ణంగా అర్థం చేసుకొని సమగ్ర డేటా నమోదుకూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ యాప్ జనవరి మాసానికి అందుబాటులో రానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రవి కుమార్, ఏఓ వినీల్, టెక్నికల్ సిబ్బంది ఫణి కుమారి, సంతోష్ కుమార్, జయకుమార్, కల్పన, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







# గ్రామీణ ప్రాంతంలో విద్యుత్ సమస్య లేకుండా చేయడమే లక్ష్యం



నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో అధికారం చేపట్టిన నాలుగు నెలల్లోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాలగిరి శ్రీనివాసులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మీగడ ఓబుల్ రెడ్డి, పొదిలి మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, ఎన్డీఏ కూటమి నాయకులు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కల్లూరి



రవికుమార్‌రెడ్డి, ఆవులూరి నాయుడు, డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నరేష్, ముల్లా గౌస్ భాషా, మద్దుల శ్రీనివాసులు, కల్లూరి భాస్కర్‌రెడ్డి, జవ్వాజి శైలు, సలగల రామయ్య, నేలటూరి దిబ్బారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ రైతు ఆత్మహత్య చేసుకుంటే హోం మంత్రి అనిత పరామర్శించలేదెందుకు?

## వైసిపి మాదిగ రైతు బలవన్మరణానికి ప్రభుత్వం పది లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వదా?
## చింతల శీను కుటుంబ సభ్యుల్ని హోం మంత్రి అనిత పరామర్శించాలి
## దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)**



తెలుగుదేశం పార్టీ అగ్రకుల నేతల వేధింపులు, పోలీసుల బెదిరింపులు వల్ల ఆత్మహత్య చేసుకున్న మాదిగ రైతు చింతల శీను కుటుంబ సభ్యులను హోంమంత్రి అనిత పరామర్శించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, బాధితుల్ని పరామర్శించటం, ఆర్థిక సాయం ప్రకటించడంలో పార్టీ ఫీలింగ్ చూపించడం తెలుగుదేశం ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండలం చిన్న జమ్మలమడక గ్రామానికి చెందిన మాదిగ రైతు చింతల శీను 4 ఎకరాల భూమిని ఆక్రమించుకున్న టిడిపి నాయకులు మన్నెపల్లి వెంకటేశ్వర్లు ముఠా ప్రభుత్వం మారాక, భూమిని తమ పేర్ల మీద ఆన్లైన్ చేయించుకుందన్నారు. చింతల శీను జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయడంతో, కలెక్టర్ ఆదేశాల మేరకు బల్లికురవ తహసిల్దార్ ఇరు పక్షాలనూ భూ హక్కు పత్రాల తీసుకురావాలని ఆదేశించారన్నారు. చింతల శీను తన పత్రాలను తహసిల్దారుకు చూపారని, టిడిపి నాయకులు తహసిల్దార్ ఆఫీసుకి కూడా రాలేదన్నారు. చాలారోజుల తర్వాత చీరాల ఆర్డీఓకు హక్కు పత్రాలు అందజేశారన్నారు. దీనికి తోడు మన్నేపల్లి వెంకటేశ్వర్లు ముఠాకు కొందరు బల్లికురవ పోలీసుల సైతం సహకరించారన్నారు. భూమి వైపు వెళితే కేసు పెట్టి జైలుకు పంపుతామని చింతల శీనుని బెదిరించారన్నారు. అగ్రకుల ఆక్రమణదారుల వేధింపులు, పోలీసు బెదిరింపులకు భయపడి చింతల శ్రీను అక్టోబర్ 21న తన మరణానికి మండూరి వెంకటేశ్వర్లు, డ్రైవర్ బాబు, మన్నేపల్లి వెంకటేశ్వర్లు, మన్నేపల్లి మారుతీ రావు, కనపర్తి అర్జున్, ముట్లూరి అంజయ్య, పరిమి సుబ్బారావులు కారణమని సెల్ఫీ వీడియో తీసుకొని పురుగుమందు తాగాడన్నారు. చింతల శీను సెల్ఫీ వీడియోలో ప్రస్తావించిన ఏడుగురి పేర్లలో మండూరి వెంకటేశ్వర్లు, డ్రైవర్ బాబు పేర్లను పోలీసులు తొలగించారని నాగేంద్ర మండిపడ్డారు. చింతల శ్రీను మరణం అద్దంకి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 327/24గా నమోదయిందన్నారు. అక్టోబర్ 28న మరణించిన మాదిగ రైతు చింతల శీను సెల్ఫీ వీడియోలో తన మరణానికి కారణమని పేర్కొన్న ఏడుగురిలో ఏ ఒక్కరిని కూడా పోలీసులు ఈరోజు వరకు అరెస్టు చేయలేదని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఎస్సీ ఎస్టీల అత్యాచారాలలో, హత్యలలో బాధితులను పరామర్శిస్తూ, బాధితులకు లక్షలాది రూపాయల ప్రభుత్వ సాయం ఇస్తున్న హోం మంత్రి అనిత టిడిపి అగ్రకుల నాయకుల వేధింపులకు పోలీసుల బెదిరింపులకు ఆత్మహత్య చేసుకున్న మాదిగ రైతు చింతల శీను కుటుంబాన్ని పరామర్శించకపోవడం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ మాదిగలను హోం మంత్రి అనిత పరామర్శించరా? అని నాగేంద్ర ప్రశ్నించారు. తెనాలిలో మాల కులానికి చెందిన మధుర సుహానా తన బంధువుల దాడిలో బ్రెయిన్ డెడ్ అయి చనిపోతే, హోం మంత్రి పరామర్శించి 10 లక్షల రూపాయలు చెక్కు అందించిందన్నారు. అలాగే ఇటీవల చిత్తూరు జిల్లాలో గిరిజన బాలికపై సొంత బంధువే అత్యాచారం చేసి హత్య చేస్తే హోంమంత్రి ఎంత పరామర్శించి పది లక్షల ఎక్స్గ్రేషన్ ఇచ్చిందన్నారు. కానీ మాదిగ రైతు అగ్రకులాల వేధింపులకు పోలీసులు బెదిరింపులకు గురై బలవన్మరణానికి పాల్పడితే హోం మంత్రి పరామర్శించలేదన్నారు. పది రోజులైనా ఎక్స్గ్రేషియా కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా హోం మంత్రి అనిత బలవన్మరణానికి పాల్పడ్డ మాదిగ రైతు చింతల శీను కుటుంబ సభ్యులను పరామర్శించి, 10 లక్షల రూపాయల ప్రభుత్వ సాయం అందజేయాలని, చింతల శ్రీనును బెదిరించిన పోలీసులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గంటా సుబ్బారావు, దళిత నాయకులు కాకుమాను రవి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య మేస్త్రిలను విధుల్లోకి తీసుకోవాలి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)**

ఒంగోలు నగర పాలక సంస్థలు గత 20 సంవత్సరాల నుండి పారిశుద్ధ్య మేస్త్రిలుగా, విధులను నిర్వహిస్తున్న మేస్త్రీలను 106 మందిని విధుల నుండి నిలిపివేశారు. ఒంగోలు నగరపాలక సంస్థ వద్ద మూడోరోజు ఆందోళన కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నేపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు మేస్త్రి వ్యవస్థ లేదు అని, అందరూ కార్మికులుగా పనులు చేయాలని,. అనటం సిగ్గుచేటన్నారు. గత 20 సంవత్సరాల నుండి ఏ పార్టీ ఏ ప్రభుత్వం ఉన్నా... మేస్త్రిలుగా కొనసాగుతున్న వాళ్లను ఇప్పుడు అర్ధాంతరంగా పని నుండి నిలిపివేయటం వాళ్ల కుటుంబాలను వీధిలో పాలు చేయడమేనన్నారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న మేస్త్రీలను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా కార్మికుల ఐక్యం చేసి పోరాటం ఉదృతం చేస్తామని ఆయన అన్నారు. సిఐటియు నగర కార్యదర్శి ట.మహేష్ మాట్లాడుతూ ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే, మున్సిపల్ కార్మికుల సమస్యలు జోక్యం చేసుకొని వాళ్ల కుటుంబాల ఆదుకోవాలని,ఏళ్ల తరబడి పనిచేస్తున్న మేస్త్రీలను విధుల్లో కొనసాగించడానికి.. మున్సిపల్ అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని, మా మంచి ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఇలా కార్మికులను కడుపు కొట్టడం.. సరైన పద్ధతి కాదని, తక్షణమే... మున్సిపల్ మేస్త్రీలను విధుల్లోకి విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో ఒంగోలు నగరంలో ఉన్న అన్ని విభాగాల కార్మికుల ఐక్యం చేసి, పోరాటం ఉధృతం చేస్తామని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కే ఆదినారాయణ, సిహెచ్ వెంకటేశ్వర్లు, అజయ్, ప్రశాంత్, విజయ్, విజయవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు పంటకు ప్రత్యామ్నాయ అపరాల సాగు అంశం పై శిక్షణ

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 6)**

మండల వ్యవసాయ అధికారిణి టూర్ డెయిరీలో భాగంగా మండలంలోని పెద్దారవీడు, బి చెర్లోపల్లి రైతు సేవా కేంద్రాల నందు మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయి ఆధ్వర్యంలో పొగాకు పంటకు ప్రత్యామ్నాయ అపరాల సాగు అనే అంశం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సంవత్సరం సంవత్సరం రైతులకు పొగాకు పంట సాగు ఎక్కువగా చేస్తున్నారు. దానివలన రానున్న కాలంలో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారన్నారు. పొగాకు సాగు చేయడం వలన గాలి, వాతావరణం కలుషితం అవడం నీరు కలుషితం, భూమి ఆరోగ్యం దెబ్బ తినడం మానవాళి ఆరోగ్యం దెబ్బతిని క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు రావడం, ప్రజలు మత్తుకు బానిసలవ్వడం మొదలుగు ఇబ్బందులు జరుగుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా పొగాకు పంటను అధిక మొత్తంలో సాగు చేయడం వలన ప్రభావంతో కూలీల ఖర్చు ఎక్కువ మార్కెట్ ధరలు మారుతున్న రైతులు ఇబ్బంది పడతారని, కావున మానవాళికి ఇబ్బంది కలిగించే పొగాకు పంటను సాగును రైతులు తగ్గించుకోవాలని, దాని వలన వాతావరణ, మానవాళికి ఎంతో మేలు జరుగుతుందని కాబట్టి దీనిని గ్రహించి పొగాకు పంట సాగును తగ్గించి, దానికి ప్రత్యామ్నాయంగా అపరాలైనటువంటి శనగ, మినిము, బొబ్బర్లు ,ఉలవలు వంటి పంటలను సాగు చేయడం వలన భూమి ఆరోగ్యం బాగుపడటమే కాకుండా మినిము వంటి పంటలు వేయడం వలన భూమిలో నత్రజని లభ్య శాతం ఎక్కువగా పెరుగుతుందని తెలిపారు. ఎందుకనగా లెగ్యూమ్ జాతి మొక్కల వేర్ల బుడిపలు ఉంటాయని , దాని వలన నత్రజని స్థిరీకరణ జరుగుతుందని కనుక పొగాకు ప్రత్యామ్నాయంగా అపరాల సాగును ప్రోత్సహిస్తున్నామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఆదిలక్ష్మి, రవి, రైతులు పాల్గొన్నారు.



# మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదు

## డిమాండ్లు పరిష్కరించాలని 104 సిబ్బంది వినతి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 6)**



తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పొదిలి మండల 104 సిబ్బంది ఏలూరు సచివాలయం,కాకర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.సాయి రుచితకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వలేదు అని కుటుంబాలను పోషించటం చాలా కష్టం అవుతుంది అని వాపోయారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజాధనము వృథా కాకుండా చూడాలన్నారు. అదేవిధంగా 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ , డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలని, డ్రైవర్లకు, డీఈవో లాక్కు స్లాబ్ అమల చేయాలని, డియస్సి ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్‌లను కాంట్రాక్టులో పెట్టాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో 104 సంఘ డ్రైవరు యుఎన్వీ శివ, డీఈవో చిరంజీవి పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

## కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన డీజెఎఫ్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 6)**

జిల్లాలో జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థలలో 50% రాయితీ అమలు చేయు విధంగా జిల్లా విద్యాశాఖకు ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు జిల్లా కలెక్టర్ జేవి మురళిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. చీరాల నియోజకవర్గంలో వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు అయ్యేవిధంగా చొరవ తీసుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ ఎన్.నాగార్జున రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. చీరాల నియోజకవర్గంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు విషయమై విచారించి, తగిన చర్యలు తీసుకోమని జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించినట్లు నాగార్జునరెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో డిజెఎఫ్ రాష్ట్ర ప్రతినిధి ఎన్ నాగార్జునరెడ్డి, 10 టీవీ ప్రతినిధి దాసరి మణికంఠ, క్రైమ్ కౌంటర్ ప్రతినిధులు రాబర్ట్ వెస్లీ, సీహెచ్ చిన్నా పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల వినతులను సత్వరమే పరిష్కరించాలి

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





**(షణ్ముఖ వెలుగు, కొత్తపట్నం, నవంబర్ 6)**

ప్రజా సమస్యల వినతులను సత్వరమే పరిష్కరించాలని ఒంగోలు ఎమ్మెల్యే శ్రీదామచర్ల జనార్ధన్ రావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ఒంగోలు నియోజకవర్గంలోని కొత్తపట్నం గ్రామంలోని నల్లూరి గార్డెన్స్ నందు కొత్తపట్నం మండలంలోని రెవెన్యూ సమస్యల కోసం రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంకు రెవిన్యూ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుకు పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు దృష్టికి తీసుకురాగా వాటిని సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే జనార్ధన్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మి ప్రసన్నా, ఎమ్మార్వో లేదా ఎమ్డీవో కార్యాలయం సిబ్బంది, పలువురు నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జలమయంగా మారిన సింగరాయకొండ ఆర్టీసీ బస్టాండ్

## చిన్నపాటి వర్షానికి జలమయం
## పట్టించుకోని ఆర్టీసీ అధికారులు
## ప్రయాణికులకు శాపంగా మారిన ఆర్టీసీ డిపో



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, నవంబర్ 6)

మండల కేంద్రమైన సింగరాయకొండ ఆర్టిసి డిపో ప్రాంగణం పరిధిలో చిన్నపాటి వర్షానికి ఆ ప్రాంతమంతా జలమయంగా మారడంతో ప్రయాణికులకు పాదచారులకు వాహనదారులకు ప్రజలకి ఇబ్బందికరంగా ఉంది. కారణం ఏమిటంటే కొద్దిపాటి వర్షం కురిసిన డిపో ప్రాంగణం పరిధిలో బస్సులు ఆగేచోట ఆ ప్రదేశం అంతా వర్షపు నీటితో ప్రజలకు దర్శనమిస్తుంటాయి. ఆర్టీసీ వాహనాల్లో ప్రయాణించాలి అని ప్రయాణికులు ప్రజలు సింగరాయకొండ ఆర్టిసి డిపోలోకి వెళ్ళాలి అంటే చాలా ఇబ్బందికరంగా ఉంది అంటూ ప్రయాణికులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిపోలో నుంచి బయటికి వచ్చే బస్సు కుడి చేతి పక్క పెద్ద కాలువ ఉంది. ఏ క్షణాన ఇక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. కానీ ఇటు పంచాయతీ అధికారులు కానీ అటు ఆర్టీసీ డిపో అధికారులు కానీ ఇప్పటివరకు పట్టించుకున్న నాధుడే



కరువయ్యారు. ఆర్టీసీ అధికారులు ప్రతినెల జీతాలు తీసుకుంటున్న శ్రద్ధ సింగరాయకొండ ఆర్టిసి డిపో ప్రాంగణం పరిధిలో వర్షపు నీటిని తొలగించే విధానంలో ఎందుకు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. అన్న విషయం కూడా ప్రజలు చెప్పుకుంటున్నారు. చుట్టుపక్కల వ్యాపారస్తులు చెత్తాచెదారం తీసుకువచ్చి డిపో ప్రాంగణం పరిధిలో అక్కడ వేయటంతో వర్షపు నీటిలో కుళ్లిపోయి తద్వారా వచ్చేటటువంటి దుర్వి వాసన వెదజల్లడంతో ప్రజలకు శాపంగా మారింది. కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లిన దాఖలాలు కూడా లేవు. దీనికి తోడు వర్షపు నీరు డిపో ప్రాంగణం పరిధిలో నీరు నిలవజరడంతో ఆ నీటిని బయటకు సైడ్ డ్రైనేజీ కాలువల ద్వారా తరలించేందుకు ఇటు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలు లేవు . ఆర్టీసీ డిపోలోకి బస్సు వస్తే ప్రయాణికులు డిపోలోకి వచ్చి బస్సు ఎక్కాలి అన్న ముందుగా వర్షపునీటిలో నడుచుకుంటూ రావాల్సిన దుస్థితి ఏర్పడింది . మరోపక్క ఆర్టీసీ అధికారులు కూడా ప్రేక్షక పాత్ర పోషించడం కొసమెరుపు. సంవత్సరాలు తరబడిన ఈ నీరు ఇక్కడే నిల్వ ఉంటుంది. కనీసం ఆర్టిసి అధికారులు చూస్తూ పోతున్నారు తప్ప ఆ వర్షపు నీటిని తొలగించిన నాధుడే లేరు. డ్రైనేజీ కాలువ శుభ్రపరిచే విధానంలో పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఏది ఏమైనప్పటికీ సింగరాయకొండ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో వర్షపు నీటితో ఆ ప్రాంతమంతా గుంటలు తలపించే విధంగా వర్షపు నీరు ఇక్కడ నిల్వ చేరడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. పై విషయంపై ప్రకాశం జిల్లా ఆర్టీసీ ఆర్ఎం ఒంగోలు డిపో మేనేజర్ వెంటనే స్పందించి ఇక్కడ సమస్యను వెంటనే పరిష్కరిస్తారని ప్రజలు కోరుకుంటున్నారు.

# భీమవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### వ్యవసాయ అధికారిణి బి తిరుమల జ్యోతి
### ఉద్యానవన సీనియర్ శాస్త్రవేత్త జి ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 6)

మండల పరిధిలోని భీమవరం గ్రామంలో వ్యవసాయ అధికారి బి.తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో భీమవరం రైతు సేవ కేంద్రంలో రైతు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడులో ప్రధాన పంటలైన మామిడి , వరి పంటలలో కెవికె , ప్రధాన సీనియర్ శాస్త్రవేత్త జి. ప్రసాద్ పూ మొగ్గ దశ నుండి పిందె దశ,కాయ దశ వరకు తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఉలవపడు మామిడికి జీఐ ట్యాగ్ గుర్తింపుకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఐ.వెంకటేశ్ (ఎస్ఎం ఎస్)-కెవికె శాస్త్రవేత్త మామిడి, వరిలో యజమాన్య పద్ధతులు,జీవ రసాయన ఎరువుల ఎలా ఉపయోగించాలి అని రైతులకు వివరించారు. ట్రిచోడర్మ విరిడే, అజోస్పైరల్లెమ్మ వంటి బయో ఫెర్టిలేజర్స్,జిగురు అట్టలు కె.వి.కెలో అందుబాటులో ఉన్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన అధికారులు వారి శాఖల కార్యక్రమాలు గురించి వివరించారు. రైతు సేవ కేంద్ర సిబంది వెంకటరావు, చరిత,రైతులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తా

### మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 6)

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను భాగంగా ప్రతి మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. బుధవారం మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో మాచర్ల నియోజకవర్గం స్థాయి పాస్టర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాస్టర్ల సంక్షేమానికి ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నివేశన స్థలాలు తోపాటు గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో కమ్యూనిటీ హాల్ సైతం నిర్మిస్తానని తెలిపారు. అందరూ కలిసి ఎమ్మెల్యే జూలకంటి కి పాస్టర్లు సాదర స్వాగతం పలికి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు.

# ఘనంగా శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్పర్సన్ ఝూన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 6)

శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత్రి ఝూన్సీ లక్ష్మీబాయి జన్మదినం సందర్భంగా స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్, నందు పాఠశాల ప్రిన్సిపాల్ జిలాని బాషా, డీన్ కిషోర్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసే విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. తదుపరి స్థానిక అనాథ శరణాలయం నందు పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. ఎంతోమంది పేద విద్యార్థులకు చైతన్య సంస్థలందు ఉచితంగా విద్యను అందించడంలోను, ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంలోనూ ఆమె అందరికీ స్ఫూర్తి అని ప్రిన్సిపాల్ కొనియాడారు. వారు ఇలాంటి పుట్టినరోజులు చాలా జరుపుకొని ఇంకా ఎంతో మందికి బాసటగా నిలవాలని డీన్ కిషోర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిత్, శ్రీను, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు సామాన్యులకు అందేలా కృషి చేయండి

### ప్రజలు మనల్ని చరిత్ర సృష్టించే మెజారిటీతో గెలిపించారు
### రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 6)

ఎక్కడా రాజకీయ వివాదాలకు, కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దు అభివృద్ధి, సంక్షేమ పథకాలు సామాన్యులకు అందే విధంగా కృషి చేయాలని స్థానిక నేతలకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 30 డివిజన్ నక్కా గోపాల్ నగర్‌లో 35 లక్షల రూపాయల వ్యయంతో రోడ్లు, పైప్ లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఏమాత్రం నిధులు విడుదల చేయలేదని ఎమ్మెల్యే కోటంరెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో 26 డివిజన్లలో ఒక్కో డివిజన్ కు అభివృద్ధి పనులకు కోటి రూపాయలు నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఎక్కడా కూడా రాజకీయ వివాదాలకు కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు సామాన్యులకు అందే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, డివిజన్ ఇన్చార్జి ఆషిక్ అలీ ఖాన్, డివిజన్ అధ్యక్షుడు మన్నెమాల శ్రీనివాసులురెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్, టీడీపీ నాయకులు అత్తివరపు యానదయ్య, ఓబుల్ రాజు, బత్తల కృష్ణ, పల్నాటి మస్తాన్ నాయుడు, ఖాదర్ బాషా, కరీముల్లా, జున్ను, కరీముల్లా, నాయబ్ రసూల్, మస్తాన్ నాయుడు, తురక ఆనందరావు, షేక్ జమీర్, తురక కృష్ణ, కూకటి రాజేష్, కూకటి వేణు, సారధి, కొప్పాల విగ్నేశ్వర రావు, అస్లాం బాయ్, షేక్ ఖాజా, లియాఖత్ ఖాన్, అఫీజ్ హుస్సేన్, ఖాదర్ బాషా , కొండూరి మహేష్, హాఫీజ్, బంగారు రమణయ్య, శేషయ్య, పెంచలయ్య, విక్రమ్, మున్వార్ , ఖాజా, మస్తాన్ (చాణిక్యపురి), బద్దేపూడి కృష్ణ, ధుర్గ, కర్ణాల సుబ్బారావు,రాముడు, లక్ష్మణుడు, డిల్లి బాబు, కిరణ్, గాడిపర్తి ప్రసాద్, శివ రామ రాజు, రాజయ్య, ఆనందరావు,ప్రసాద్, రమేష్, అభిదా సుల్తానా, పల్లెపాటి వెంకట లక్ష్మీ, కరీమా,కొండూరు నాగలక్ష్మి, ఆరిఫా, రుక్మిణి, వసంతమ్మ, డివిజన్ జనసేన ఇన్చార్జి ఖరీమ్, జనసేన నాయకులు శ్రీను, నాగరత్నం, కృష్ణవేణి, బీజేపీ నాయకులు వెంకట రావు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి సభ్యత్వ నమోదు బంగారు భవిష్యత్తుకు బాట

### టిడిపి సభ్యత్వం నమోదును ప్రతి ఒక్కరూ చేసుకోవాలి
### పట్టణ టిడిపి నాయకులు ఉప్పలపాటి, నర్సింగు, బండ్ల



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 6)

పామూరు పట్టణంలోని టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం పట్టణ టిడిపి నాయకులు ఉప్పలపాటి హరిబాబు, నర్సింగ్ సాంబయ్య ,బండ్ల నారాయణ, ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కటికం శివ, గద్దె ప్రసాదు, సుంకే వెంకటస్వామి, గద్దె బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభం ప్రతిష్టలో పాల్గొన్న కొండ్రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 6)

తోటపల్లి గూడూరులోని శివాలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆనం మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి హాజరై ధ్వజస్తంభం ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలి

### అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)

రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ఈ రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో సిద్దంగా ఉండాలి జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ గోపాలక్రిష్ణ, రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్ల పై మార్కెటింగ్, పౌర సరఫరాలు, వ్యవసాయ, ట్రాన్స్ పోర్టు, మార్కెటింగ్, కోపరేటివ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 రబీ సీజన్‌లో వ్యవసాయశాఖ వారి అంచనాల ప్రకారం 59,547 మెట్రిక్ టన్నుల ధాన్యం, 61, 583 మెట్రిక్ టన్నుల రెడ్ గ్రామ్ పంట ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని, ఈ మేరకు జిల్లాలోని రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ రబీ సీజన్‌లో ఉత్పత్తి అయిన పంటను కొనుగోలు చేసేందుకు అధికారులు కార్యాచరణ ప్రణాళికతో సిద్దంగా ఉండాలన్నారు. ఇందుకు సంబంధించి టెక్నికల్ అసిస్టెంట్లు, వీఏవోలు ఇతర సిబ్బందిని ఏర్పాటు చేసుకొనేలా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలన్నారు. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ప్రక్కా ప్రణాళికతో గన్నిబ్యాగ్స్, హామాలీలు, ట్రాన్స్ పోర్టు వాహనాలు, ముందుగానే సిద్దం చేయాలన్నారు. గన్నీ బ్యాగ్స్ సమస్య తలెత్తకుండా ముందుగానే ఎన్ని అవసరమో నిర్ధారించి, సిద్దం చేయాలన్నారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయి సేకరణ కమిటీ ల ఏర్పాటు తో పాటు సంబంధిత కమిటీల సమావేశాల షెడ్యూల్ ను రూపొందించి ఈ నెలాఖరు నాటికి అన్ని స్థాయిలో కమిటీల సమావేశాలు జరిగేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్, డిఎస్ఓను ఆదేశించారు. ఈ సమావేశంలో ఒంగోలు, కనిగిరి ఆర్డీఓలు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, డిఎస్‌వో పద్మశ్రీ, డీటీసీ సుశీల, జిల్లా సహకార శాఖాధికారి శ్రీనివాసులురెడ్డి, వ్యవసాయ, సివిల్ సప్లై, మార్కెటింగ్, ఎఫ్‌సీఐ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అరబిందో కంపెనీ అరాచకాలపై సమగ్ర విచారణ జరపాలి



**108 అంబులెన్సుల నిర్వహణలో అరబిందో భారీ కుంభకోణం**
**ఏ2 విజయసాయిరెడ్డి వియ్యంకుడి కంపెనీకి ప్రజల సొత్తు దోచిపెట్టిన జగన్ రెడ్డి**
**గోల్డెన్ అవర్ పాటించడంలోనూ అరబిందో విఫలం**
**గతంలోనే గోల్డెన్ అవర్ విషయం కాగ్ స్పష్టం చేసినా పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం**
**సకాలంలో ఆస్పత్రులకి చేర్చకుండా వందల మంది అమాయకుల ప్రాణాలు బలితీసుకున్న అరబిందో కంపెనీ యాజమాన్యంపై ఐపీసీ 302 సెక్షన్ కింద కేసులు నమోదు చేయాలి**
**అరబిందో కంపెనీపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా**
**తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 6)**

108 అంబులెన్సుల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం తమకు రూ.141 కోట్లు చెల్లించాలని అరబిందో కంపెనీ చెబుతోంది. అరబిందో కంపెనీ ఏ2 విజయసాయిరెడ్డి వియ్యంకుడు రాంప్రసాద్ రెడ్డి, తన అల్లుడు రోహిత్‌కు చెందినది. వైసీపీ ప్రభుత్వంలో 108 బాధ్యతలను చేజిక్కించుకున్న అరబిందో కంపెనీ వందల కోట్లు దోచుకుని ఎంతో మంది అమాయకుల ప్రాణాలు తీసిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రాణాపాయంలో ఉన్న వారిని సకాలంలో ఆస్పత్రులకు తరలించడంలో అరబిందో కంపెనీ విఫలమైందని, గోల్డెన్ అవర్ పాటించడంలో ఫెయిల్ అయిందని కాగ్ నివేదిక గతంలోనే స్పష్టం చేసిందని గుర్తు చేశారు. 108 అంబులెన్సుల నిర్వహణలో అరబిందో కంపెనీ వైఫల్యాన్ని కాగ్ బట్టబయలు చేసిన తర్వాత అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గోల్డెన్ అవర్ పాటించకుండా అమాయకుల ప్రాణాలు బలితీసేందుకు 108 అంబులెన్సులు ఎందుకు ?వందల కోట్ల అక్రమ సంపాదన కోసం పేదల ప్రాణాలను బలితీసుకున్న అరంబిందో కంపెనీ యాజమాన్యంపై ఐపీసీ 302 సెక్షన్ కింద హత్య కేసు నమోదు చేయాలన్నారు. పొరపాటున కత్తి తగిలి మనిషి ప్రాణాలు పోతే హత్య కేసు నమోదు చేసి జైలుకు పంపుతారు. వందల మంది ప్రాణాలు బలితీసుకున్న అరబిందో కంపెనీపై చర్యలు తీసుకోకుండా ముందు అర్జెంటుగా రూ.141 కోట్లు చెల్లించాలంట, 2011 నుంచి 2016 వరకు 108 అంబులెన్సుల నిర్వహణ బాధ్యతను జీవీకే సంస్థ సమర్ధవంతంగా నిర్వహించిందన్నారు. అప్పట్లో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం 2016 నుంచి 2021 వరకు కూడా అదే సంస్థను పొడిగించిందన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే జీవీకే సంస్థతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని ఒక జీఓ ద్వారా బలవంతంగా రద్దు చేసిందన్నారు. జీవీకే సంస్థ చేసుకున్న ఒప్పందం ప్రకారం ఒక్కో అంబులెన్సుకు నెలకు రూ.1.31 లక్షలు అయితే అరబిందో కంపెనీకి రూ.1.78 లక్షలు చెల్లించారన్నారు. కొత్త అంబులెన్సుకు అయితే నెలకు రూ.2.21 లక్షలకు పెంచారన్నారు. నిర్వహణ ఖర్చుల్లో చేసిన ఈ మార్పులతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై రూ.800 కోట్లకు పైగా భారం పడిందన్నారు. ఎవడబ్బ సొత్తు అని అరబిందో కంపెనీకి దోచిపెట్టారని ప్రశ్నించారు. అరబిందో కంపెనీపై అంత ప్రేమ ఎందుకు. ఏ2 విజయసాయిరెడ్డి వియ్యకుండి కంపెనీకి ప్రజల సొత్తును దోచిపెట్టేందుకు ఆర్నెళ్లలో 6 జీఓలు ఇచ్చారన్నారు. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ పర్యవేక్షణలో ఉన్న 108 అంబులెన్సులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ఎవరని ప్రత్యేక జీఓ ద్వారా ఆరోగ్య శ్రీ డిప్యూటీ సీఈఓగా నియమించారు.

మరో జీవోతో ఉద్యోగోన్నతి కల్పించారు. జగన్మోహన్ రెడ్డికి తోడుగా ఏ2 విజయసాయిరెడ్డి జైలులో ఉండి దోచుకోవడానికి సలహాలు చెప్పాడని, చెత్త భాషతో సోషల్ మీడియాలో విమర్శలు చేస్తాడని ప్రజల సొత్తు అప్పనంగా దోచిపెడతారా అన్నారు. విజయసాయి రెడ్డి వియ్యకుండి కంపెనీ కోసం విచ్చలవిడిగా జీఓలు ఇచ్చి ప్రజల సొత్తు దోచిపెట్టడం క్షమించరాని నేరమన్నారు. అరబిందో కంపెనీ ముసుగులో జరిగిన అరాచకాలపై విచారణ జరపాలని మా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

108 అంబులెన్సుల నిర్వహణ విషయంలో గోల్డెన్ అవర్ పాటించడంలో విఫలమైన ఆ సంస్థపై హత్య కేసు నమోదు చేయాల్సిందేనన్నారు. ఎంత మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారో తేల్చాలన్నారు. అంబులెన్సుల ట్రిప్పుల నమోదు విషయంలోనూ అక్రమాలు జరిగాయన్నారు. ఐదేళ్లలో జరిగిన భారీ దోపిడీపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించిన ఎంపీడీవో బి సురేష్



**(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 6)**

మండలంలోని కంబాల దీన్నే గ్రామ లోని బుధవారం జడ్పీ హైస్కూల్, అంగన్వాడీ కేంద్రాన్ని రెండిటిలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు మధ్యాహ్న భోజన విషయంలో మెనూ పాటించాలని ఆయన అన్నారు. ఆయన మధ్యాహ్న భోజన నిర్వాహకులకు భోజన విషయంలో పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి.కరుణ కుమారి, హెడ్మాస్టర్ జడ్పీహెచ్ఎస్ పంచాయతీ కార్యదర్శి ఎస్ రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.



# గిరిజనుల సమస్యల పరిష్కారానికే ప్రత్యేక గ్రీవెన్స్

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 6)**



నవంబర్ 8న వెంకటాచలం మండలం చెముడుగుంట శ్రిడ్స్ కళ్యాణ మండపంలో నిర్వహించనున్న గిరిజనుల ప్రత్యేక గ్రీవెన్స్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. గ్రీవెన్స్‌ను జిల్లాలోనే మోడల్ గా నిర్వహించడం పై నెల్లూరులోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో అన్ని శాఖల అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధిగా గిరిజనుల విషయంలో తనకు ఎదురైన అనుభవాలు, వారి దుర్భర పరిస్థితులను అధికారులకు వివరించారు. ఐటీడీఏ పీఓగా తాము చేపట్టిన ప్రాజెక్టులు, సాధించిన విజయాలు, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గిరిజనుల కోసం అమలు చేస్తున్న పథకాలను నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఎమ్మెల్యేకు వివరించారు. గిరిజనుల జీవితాల్లో మార్పు తేవడాన్ని ప్రతి అధికారి బాధ్యతగా తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమస్యలను తన దృష్టికి తెస్తే పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, స్నేహితుల సహకారంతో పాటు సీఎస్ఆర్ నిధులు తెచ్చి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చెముడుగుంటలో సర్వేపల్లి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న గ్రీవెన్స్‌కు ప్రతి గిరిజన బిడ్డ ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకువచ్చే ప్రయత్నం చేయడంతో పాటు, పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు ఆర్డీఓ అనూషా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.



# డిఎస్పి ని మర్యాదపూర్వకంగా కలిసిన మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 6)**

గురజాల సబ్ డివిజన్ కి నూతనంగా వచ్చిన డిఎస్పీ జగదీష్ ని బుధవారం మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు అంశాలను గురించి శాంతి భద్రతలను గురించి యాగంటి మల్లికార్జున రావు నూతన డిఎస్పి జగదీష్ తో చర్చించారు. ఈ సందర్భంగా మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని ఎంతోమంది అమాయకులపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అమాయకులపై పెట్టిన అక్రమ కేసుల గురించి పునర్విచారణ చేపట్టి దోషులకు శిక్ష పడేలా చూడాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజలు శాంతియుత వాతావరణంలో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం డిఎస్పీ జగదీష్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎటువంటి వారినైనా ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# శ్రీగిరిలో టిటిడి డైరీలు, క్యాలెండర్ల విక్రయానికి శ్రీకారం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం గోశాలలో టిటిడి 2025 నూతన సంవత్సరం డైరీలు, క్యాలెండర్ల విక్రయ కేంద్రాన్ని బుధవారం సాయంత్రం ప్రారంభించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, శ్రీగిరి దేవస్థానం అర్చకులు, వేద పండితులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు. టిటిడి డైరీలు, క్యాలెండర్లు పరిమిత సంఖ్యలో వచ్చినందువల్ల భక్తులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క డైరీని, క్యాలెండర్‌ను మాత్రమే అందజేయడం జరుగుతుందన్నారు. భక్తులు ఈ విషయం గమనించి సహకరించాలని ధర్మకర్తల మండలి ప్రతినిధులు కోరారు. టిటిడి డైరీలు, క్యాలెండర్లు అవసరమైన వారు శ్రీగిరి దేవస్థానం గోశాల కౌంటర్‌లో సంప్రదించాలని సూచించారు.

# ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

## ఎస్ఐ కే మాధవరావు



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 6)**

బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని హనుమంతునిపాడు ఎస్ఐ కే మాధవరావు అన్నారు. బుధవారం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై బాలికలకు ఆయన అవగాహన కల్పించారు. ఆకతాయిలు ఎవరైనా వెంటబడి వేధింపులకు గురి చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు. బాలికల రక్షణకు పోలీస్‌శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# పాపకన్ను ఉత్తర క్రియలకు హాజరైన ఆదాల





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 6)**

జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాపూరు మాజీ సమితి అధ్యక్షులు పాపకన్ను రాజశేఖర్ రెడ్డి ఇటీవల కాలం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం రాపూరు మండలంలోని వేపినాపి గ్రామంలో దివంగత నేత పాపకన్ను రాజశేఖర్ రెడ్డి నివాసంలో జరిగిన ఆయన ఉత్తరక్రియలకు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, మాజీ మంత్రి ఆదాల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దివంగత నేత పాపకన్ను రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా పాపకన్ను కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పాపకన్ను చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన వారిలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, మాజీ రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, మాజీ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, జిల్లా వైసీపీ మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మీరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వై వి రెడ్డి, షేక్ అల్లాబక్షు, కార్యా నవీన్, యువనాయకులు శ్రీఆదిత్య, తదితరులు ఉన్నారు.

## నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 6)







తోటపల్లి గూడూరులోని శ్రీ కరేశ్వరస్వామి ఆలయంలో ఆనం మహేష్ రెడ్డి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో జరిగిన నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. పవిత్ర కార్తీక మాసంలో శ్రీ కరేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. శ్రీ కరేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## భీమవరం డొంక ఆక్రమణను వెంటనే తొలగించాలి

### అధికారులకు ఆదేశాలు

### కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 6)

మండల పరిధిలోని భీమవరం గ్రామాన్ని బుధవారం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ సందర్శించారు. భీమవరం గ్రామ రైతులు గ్రామ స్మశానం నుండి మోచేతి మడను వరకు పోవు డొంక సర్వే నెం.355, సర్వే నెం.245 ఆక్రమణకు గురికాబడి ఉన్నది సదరు సర్వే చేయించుటకు కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకి దాఖలు చేసుకున్న అర్జీ మేరకు సబ్ కలెక్టర్ ఆయా డొంకలను పరిశీలించడం జరిగింది. ఎమ్మార్వో వి లావణ్యను సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించిన పిమ్మట ఎన్ ఆర్ ఈ జీ ఎస్ కింద వాటిని వేసే విధంగా చూడాలని ఆదేశించారు. విలేజ్ సర్వేర్ కు హద్దు రాళ్లను తొలగించి డొంక ఆక్రమణను క్లియర్ చేయమని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎఆర్ఈజిఎస్ సిబ్బంది, వీఆర్వో శిల్ప, సెక్రెటరీ ఎస్కె నవీద్, సర్వేయర్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జోరుగా టీడీపీ సభ్యత్వాలు



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, నవంబర్ 6)

మండలంలోని సిద్ధవరం గ్రామంలో టీడీపీ సభ్యత్వ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి టిడిపి సభ్యత్వాలను చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, కాటం రాజు, మాజీ సర్పంచ్ బొంతయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గార్డెన్స్ వరల్డ్ మొదటి వార్షికోత్సవ వేడుకలు







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 6)

నెల్లూరు పట్టణం నుండి జొన్నవాడకు వెళ్లుదారులు పొట్టే పాలెం వద్ద ఉన్న గార్డెన్స్ వరల్డ్ యొక్క మొదటి వార్షికోత్సవం బుధవారం అత్యంత ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో కోటంరెడ్డి సునీత మాట్లాడుతూ " నవీన్ రెడ్డి నాకు రెండు సంవత్సరాలు ముందు నుంచి తెలుసు ఆయనకి చెట్ల మీద ఉన్న ఆసక్తి , ప్రేమ నాకు ఎప్పటినుంచో తెలుసున్నారు. ఆ ఆశయమే అతనిని ఇంత దూరం తీసుకొచ్చింది ,నాకు ఈ నర్సరీకి ఎంతో అనుబంధం ఉంది నెలకు ఒకసారైనా ఈ ఈ నర్సరీకి వచ్చి కాలం గడుపుతానని ఆమె చెప్పింది, చుట్టుపక్కల ఏ పట్టణంలోని ఇంత పెద్ద నర్సరీ లేదని , ఇన్ని వివిధ రకాలు గల నర్సరీ లేదని,ఈ నర్సరీ ఇంకా గొప్పగా తీర్చిదిద్దాలని నేను కోరుకుంటున్నాను అని చెప్పింది. వారి బాల్యమిత్రుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గార్డెన్ నీడ్స్ అనే ఈ నర్సరీ నా బాల్యమిత్రుడు నవీన్‌రెడ్డికి ఎంతో ఇష్టమైనదని ఆయనకి చెట్ల మీద ఉన్న ఆసక్తి మరియు ప్రేమను చాటుతూ ఈ నర్సరీ ఎంతో అద్భుతంగా ఉందని, ముందు ముందు ఈ నర్సరీని ఇంకా చూడ చక్కనిదిగా తీర్చిదిద్దుతామని, మా యొక్క సహకారం ఎల్లడు ఆయనకు ఉంటుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా గునుగులు కిషోర్ మాట్లాడుతూ నా మిత్రుడు నవీన్ రెడ్డికి మొదటి వార్షిక శుభాకాంక్షలు తెలుపుతున్నాను, నీవు జీవితంలో ఈ నర్సరీని ఇంకా ముందుకు తీసుకువెళ్లాలని మరియు మా యొక్క సహకారము ఎన్నడు నీకు ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల రవి మాట్లాడుతూ " నవీన్ రెడ్డి చేపట్టిన ఈ ప్రజలకు లక్ష మొక్కలు అనే కార్యక్రమం నాకు ఎంతో నచ్చినదని ప్రజలకి మొక్కల మీద ఉన్న అభిప్రాయము, అవగాహన పెంచడం ఈ విధంగా ప్రజలు మొక్కలు యొక్క నిజమైన విలువలను తెలుసుకుంటారని ఆయన తెలిపారు ఇందులో భాగంగా నేను పదివేలకు చెట్లను నవీన్ రెడ్డికి మీ మొదటి వార్షికోత్సవ బహుమతిగా ఇస్తానని ఆయన తెలిపారు. గార్డెన్ వరల్డ్ ఓనర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ చెట్ల మీద, మొక్కల మీద ఉన్న నా యొక్క ఆసక్తి నాకు ఈ నర్సరీ యొక్క ఆలోచనను తెచ్చింది నర్సరీ అనేది బిజినెస్ గా కాకపోయినా చెట్లు , చెట్లను కాపాడడం అనేది ఒక గొప్ప విషయము అని నేను భావిస్తూ ఉంటాను అందుకే ఈ నర్సరీ కార్యక్రమాన్ని ఇంకా ముందుకు తీసుకు వెళ్తూ ఉంటాను. మొదటి వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ప్రజలకి ఒక లక్ష మొక్కలను నా చేతులు మీదుగా పంచి వారికి మొక్కలు పైన, మొక్కల వలన కలిగే లాభాలను వాళ్లకు వివరించి ఒక లక్ష మొక్కలను నాటి మరియు వాడిని సంరక్షించడమే నా ఈ మొదటి వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య భాగమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాటంరెడ్డి సునీత రెడ్డి, నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, ఇందూరి శ్రీనివాసులు రెడ్డి ,భాస్కర్ రెడ్డి, బాపట్ల రవి , గునుకుల కిషోర్, కంపెనీ ప్రతినిధులు తదితరులు బంధుమిత్రులు, డీలర్లు , స్నేహితులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు.

# పలు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, నవంబర్ 6)




మండలంలోని పన్నూరు, వల్లాయపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు, దరిశి బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, ఉద్యానవన విస్తరణ అధికారి ధనలక్ష్మి, పశుసంవర్థక అధికారి కృష్ణ మోహన్ పాల్గొన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు దరిశి, బాలాజీ నాయక్ మాట్లాడుతూ వచ్చే రబి సీజన్లో రైతులే స్వచ్ఛందంగా ఇన్సూరెన్స్ ప్రీమియంను చెల్లించుకోవాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు 25% సబ్సిడీలో శనగ విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఉద్యానవన విస్తరణాధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ సబ్సిడీలో డ్రిప్పు, స్ప్రింక్లర్స్ అందజేయడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు. మిరప బొప్పాయి పంటలను క్షేత్ర పర్యటన చేసి మిరపలో పై ముడత గమనించడం జరిగిందని, ఈ పై ముడత తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెందుతుందని, తెల్లదోమ నివారణకు పసుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి 10 నుంచి 20 అమర్చుకోవాలనీ, స్పైరో మెసిఫిన్ 1 మి. లీ లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# నాసా కిట్స్ బహూకరణ

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, నవంబర్ 6)




స్థానిక సింగరాయకొండ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు ప్రతిష్టాత్మకమైన నాసా ప్రాజెక్టుకు 14 మంది ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గవర్నమెంట్ జూనియర్ కాలేజీకి చెందిన ఫిజిక్స్ లెక్చరర్ కే కిషోర్ గారు విద్యార్థులకు నాసా టీ షర్ట్స్,బుక్స్,మరియు పెన్ కిట్స్ అందజేశారు. ఎంపికైన విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపాల్ బి లక్ష్మణ్, సూర్యరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ఆర్ శ్రీనివాసరావు, ఫిజిక్స్ టీచర్ అన్వర్, జి సుమతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చాకిచెర్ల పెదపట్టపుపాలెంలో భూ సమస్యలపై రెవెన్యూ గ్రామ సభ

### - 18 దరఖాస్తులు స్వీకరణ - తహసీల్దారు వి లావణ్య

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 6)

మండల పరిధిలోని చాకిచెర్ల పెదపట్టపుపాలెం గ్రామంలో మండల రెవెన్యూ అధికారి వి.లావణ్య ఆధ్వర్యంలో బుధవారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో తహసిల్దార్ మాట్లాడుతూ సర్వేలో ఆన్లైన్ భూమి విస్తీర్ణంలో తప్పులు ఉన్న, సర్వే నెంబర్లు ఆన్లైన్ లో నమోదు కాకపోయినా పాస్ బుక్ లో పాత లబ్ధిదారులు పేర్లు ఉండి కొత్త వాళ్ల పేర్లు నమోదు కాకపోయినా భూమికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే ఈ సభలో అర్జీలు పెట్టుకోవచ్చుని ఆమె తెలియజేశారు. తద్వారా సభలో 18 అర్జీలు స్వీకరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రెసిడెంట్ జయరాం, సెక్రటరీ వంశి వీఆర్వో పి మోహన్, వెల్ఫేర్ కె సుకన్య సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం

## జాబ్‌మేళాలో టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు




ఫొటో నెం. 17, 18, 19, 20, 21

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)

నిరుద్యోగులు ఉద్యోగాల కోసం నాలుగు సంవత్సరాల నుంచి తిరుగుతున్నారని వారందరికీ ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు పొందేందుకు జాబ్ మేళా ఏర్పాటు చేశామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు.ఒంగోలు నగరంలోని ఏ1 ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు.3300 మందినిరుద్యోగ యువతీ, యువకులు మేళాకు హాజరయ్యారని దాదాపు 2500 మందికి ఉద్యోగాలు వచ్చే లక్ష్యంగా సంస్థలు ఉన్నాయని అన్నారు. సాయంత్రం వరకు ఉండి ఉద్యోగం సాధించి అపాయింట్మెంట్ లెటర్ తీసుకొని సంతోషంగా ఇంటికి వెళ్లాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ




ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని ఆనాడు హామీ ఇచ్చారని అందులో భాగంగానే



మొదట విడతగా ఒంగోలులో నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని సంస్థలలో వారి యొక్క క్వాలిఫికేషన్ బట్టి ఉద్యోగం సాధించి నిరుద్యోగ సమస్యకు ఒక పరిష్కారం దొరుకుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామచర్ల జనార్ధన్ కూతురు అనీషా లక్ష్మి,నగర మేయర్ గంగాడ సుజాత, తెలుగుదేశం నగర పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, మంత్రి శ్రీనివాసరావు, కార్పొరేటర్ అబ్బూరి శ్రీనివాసరావు, తిప్పరపల్లి రవితేజ, గోపీచంద్, శ్రీరామ మూర్తి, షేక్ బాజీ, తెలుగు యువత అధ్యక్షులు ముత్తన శ్రీనివాసరావు, బండారు మదన్, నిడమానూరి పావని, నాళం నరసమ్మ, బెజవాడ మురళీకృష్ణ, చిరంజీవి, సుమారు 40 కంపెనీలు నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం 1262 మంది ఎంపీక చేయడం జరిగింది , ఎంపిక చేసిన వారికి దామచర్ల జనార్ధన్ ఆఫర్ లెటర్‌ను అందజేశారు

## మహిళ అనుమానాస్పద మృతి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 6)

చిన్న చెరువులో ఓ మహిళ అనుమానాస్పద మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పొదిలి చిన్న చెరువులో బాప్టిస్ట్ పాలానికి చెందిన సుశీల అనే వివాహిత అనుమానాస్పద మృతి చెందిన సంఘటన జరిగింది. ఒక్కసారిగా చెరువులో కేకలతో మహిళ మునిగిపోతుండగా ఓ ఆటో డ్రైవర్ చూసి, చెరువు దగ్గరకు వెళ్లేసరికి వివాహిత చిన్న చెరువు నీళ్లలో పూర్తిగా మునిగిపోయిన పరిస్థితి. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చిన ఆటో డ్రైవర్ హుటాహుటిన సంఘటనా స్థలానికి పోలీసు చేరుకొని విచారణ చేపట్టారు. సహాయక చర్యల కోసం మృతురాలి బంధువులు, గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు. మృతురాలు పొదిలి మండలం బాప్టిస్ట్ పాలేనికి చెందిన సుశీలగా వివాహితగా గుర్తించారు. ఉదయం బయటికి వెళ్లిన వివాహిత సుశీల ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో బంధువులు స్థానికులు గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం చిన్న చెరువులో తను అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం గ్రామంలో తెలియడంతో ఒక్కసారిగా సంఘటన స్థలానికి బంధువులు చేరుకున్నారు. ఇటీవల కాలంలో ఆరోగ్యం సరిగా లేక పోవడంతో కలత చెంది మృతి చెందినట్లుగా పలువురు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎస్ఐ వి వేమన కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బీఎస్ఎన్ఎల్ సిమ్ కార్డ్స్, రీఛార్జ్ వ్యాపారం చేసేందుకు ఫ్రాంచైజీ షిప్‌కు టెండర్లు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)

ఒంగోలు 2 పరిధిలో బీఎస్ఎన్ఎల్ సిమ్ కార్డ్స్, రీఛార్జ్ వ్యాపారం చేయుటకు ఫ్రాంచైజీ షిప్‌కు టెండర్లను ఆహ్వానించడం జరిగిందని బిఎస్ఎన్ఎల్ అధికారులు ఓ ప్రకటనలో కోరారు. ఒంగోలు 2 పరిధిలోని కొత్త పట్నం నుండి చీమకుర్తి వరకు ఉన్న ఐ రోడ్డుకు ఉత్తర భాగము, ఉప్పుగుండూరు, నుండి మద్దిపాడు హద్దు వరకు) ఫ్రాంచైజీ షిప్‌కు ఆసక్తి గల వ్యాపారస్తులు ఈ నెల 14వ తేదీ లోపు బిడ్‌ను బీఎస్ఎన్ఎల్ ఒంగోలు ఆఫీసులో దాఖలు చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 9490175901, 9441996699 సంప్రదించాలని కోరారు.

## కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థుల జాతీయసేవా పథకం

### కార్యక్రమాన్ని ప్రారంభించిన సెక్రటరీ కదిరి పార్థసారథి

(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 6)



సిఎస్‌పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థుల జాతీయ సేవా పథకం కార్యక్రమాన్ని బుధవారం శీలంవారిపల్లి గ్రామంలో సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అదేవిధంగా ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజుకొక కార్యక్రమం వారం రోజుల పాటు శీలంవారిపల్లి గ్రామంలో నిర్వహిస్తారని గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు విద్యార్థులు తయారు చేసిన వానపాములు, ఎరువులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ ఇన్చార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.శ్రీవిద్యా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, విద్యార్థులు,సర్పంచ్ షేక్ బుజ్జి, ఉపసర్పంచ్ తీకనం బాబురావు,మాజీ ఎంపిటిసిలు మునగాల నారాయణ రెడ్డి, మూరం కాశి పాల్గొన్నారు.

## గ్రామసభలో మొత్తం 53 అర్జీలు

వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 6)



హనుమంతునిపాడు మండలంలో రీసర్వే జరిగిన గ్రామాలలో, రీ సర్వే వలన కలిగిన ఇబ్బందులను తెలుసుకొని, వారి నుండి అర్జీలు స్వీకరించుటకు ఈ నెల 6వ తేదీన హనుమంతునిపాడు గ్రామంలో తహశీల్దార్ దిలీప్ కుమార్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. మొత్తం స్వీకరించిన అర్జీలు 53, జాయింట్ ఎల్‌పీఎంలు 31, పట్టాదారు పేరు నమోదుకు 20, విస్తీర్ణం సవరణకు 2, వెరసి 53 అర్జీలు స్వీకరించడం జరిగింది. మండలంలో 8 గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించగా మొత్తం 373 అర్జీలు వచ్చాయి. అందులో పట్టాదారు పేరు నమోదుకు 98, జాయింట్ ఎల్‌పీఎంలు నిమిత్తం 153, విస్తీర్ణంల సవరణకు 48, సరిహద్దుల సవరణకు 68, ఇతర విషయాలపై 6 వెరసి 373 అర్జీలు రాగా అర్జీలు పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు.



గ్రామ సభకు తహశీల్దార్ దిలీప్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ సర్వేయర్ లక్ష్మీనారాయణ, యారవ శ్రీనివాసరెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి చిన్నయ్య, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల ధరలు

### తగ్గించడంలో ప్రభుత్వం విఫలం

### సిపిఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 6)

నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించేంతవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం తప్పదని సిపిఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం మండల కమిటీ సమావేశం సయ్యద్ గౌష్ భాష,అధ్యక్షతన సుందరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ ఓకే మీ ప్రభుత్వం ప్రజలపై తీవ్రమైన బారాలలోపుతుందని బిజెపి అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వాల నడుస్తున్నాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు అధికంగా పెరిగాయని ప్రజలపై అధిక భారం మోపిందన్నారు. ఇసుక ధర పెరగడంతో కార్మికులకు పని లేకుండా పోయిందని అన్నారు. మహిళలు, పిల్లలపై, అత్యాచారాలు పెరిగాయని, దళితులపై దాడులు పెరిగాయని,నిరుద్యోగ సమస్య పెరిగిందని, ఈ సమస్యలపై పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు తప్పదన్నారు. ఉచిత ఇసుక నేటికీ పరిష్కారం కాలేదని, కరెంటు చార్జీలు పెరిగాయని తెలిపారు. అధికారంలోకి రాకముందు కోటిని ప్రభుత్వం ఎన్నో హామీ ఇచ్చిందని హామీలు అమలు జరగలేదని ఆరోపించారు. సమావేశంలో ఎం రామయ్య, ఎస్.కె ఖాదర్బాషా ,కే శంకర్, యాటవీర నారాయణ, ఎస్ కె అల్లాబక్ష , పాల్గొన్నారు.

## కాటమరాజు దేవస్థానానికి ప్రత్యేక బస్సులు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 6)

మండలంలోని గుండంచర్ల మావుటూరు మధ్యన వెలసిన శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవస్థానానికి ప్రతి ఆదివారం ఉదయం 8 గంటలకు మార్కాపురం నుండి సాయంత్రం మూడు గంటలకు కాటమరాజు దేవస్థానం నుంచి బస్సులు నడుపుతామని మార్కాపురం డిపో మేనేజర్, దేవస్థానం పూజారులు, దేవస్థానం కమిటీ సభ్యులైనటువంటి పాముల రాజయ్య, వారి బృందానికి హామీ ఇచ్చారు. దేవస్థానానికి ప్రతి ఆదివారం రోజు భక్తులు వారి సౌకర్యార్థం, వారికి అసౌకర్యం కలగకూడదని పాముల రాజయ్య ఆర్టీసీ డిఎంతో మాట్లాడి భక్తుల సౌకర్యార్థము బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. దేవస్థానానికి వచ్చేటువంటి భక్తులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు.

## పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, నవంబర్ 6)

మండలంలోని పన్నూరు, వల్లాయపాలెం గ్రామాలలో పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దరిశి సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ పాల్గొన్నారు. దరిశి సహాయ, వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ రైతులంతా పొగాకును ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారని దీనివలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, పొగాకు సాగు చేయడం వలన గాలి, నీరు, భూమి కలుషితం అవుతున్నాయని దీనివలన శ్వాసకోశ, క్యాన్సర్, గుండె జబ్బులు వ్యాధులతో పాటు అనేకమంది మత్తుకు బానిసలు అవడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ అధిక మొత్తంలో పొగాకు పంటను సాగు చేయడం వలన ఈ ప్రభావంతో కూలీల ఖర్చు ఎక్కువ, మారుతున్న మార్కెట్ ధరలకు రైతులు ఇబ్బంది పడతారని, మానవాళికి ఇబ్బంది కలిగించే పొగాకు పంటను రైతులు సాగు తగ్గించుకోవాలని దీనికి ప్రత్యామ్నాయ అపరాల పంటలైన శనగ, మినుము, బొబ్బర్లు, ఉలవలు వంటి పంటలను సాగు చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రవిచంద్ర, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కలిసిన టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 6)

తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రమాణ స్వీకారం అనంతరం తిరుమలలో వి.పి.ఆర్. దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి, అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com